# 'కుట్రపూరిత పథకంలో భాగంగా ఒబామా సాగిస్తున్న హిరోషిమా పర్యటనను వ్యతిరేకిస్తున్నాం'

**(ఆగస్టు 6న హిరోషిమాపై బాంబుదాడులు జరిగి 71 సం॥లు నిండుతున్న సందర్భంగా జపాన్ దేశ 'కార్యాచరణ కమిటీ' 2016 మే 5న చేసిన ప్రకటన ఇది)**

**ఆర్థిక,** సైనికరంగాల్లో అగ్రశక్తులుగా కేవలం ఏడు దేశాలు, జి – 7 దేశాలుగా పిలవబడుతూ జరుపు కుంటున్న సమావేశాలు కేవలం యుద్ధ పిపాసుల, దోపిడీగాండ్రకు ప్రాతినిధ్యం వహిస్తూ వారి ప్రయోజనాలు కాపాడుకోవటంతోపాటుగా, ప్రపంచ మార్కెట్లను, వనరులను తమ మధ్య ఏవిధంగా పంపిణీ చేసుకోవాలో, ప్రపంచంలో తమ ప్రభావ పరిధిని ఏవిధంగా విస్తరించుకోవాలో చర్చించుకోవటానికి ఉద్దేశించబడినవి మినహా – మరోటి కాదు. వారి నూతన ప్రధాన ఎజెండా ఉత్తర కొరియా ప్రభుత్వాన్ని తొలగించేందుకు 'నూతన కొరియా యుద్ధం' (అణుయద్ధం)గా వుంది. ఈ యుద్ధ సమావేశంలో ప్రపంచంలోనే అత్యధిక అణ్వాయుధ సంపత్తిని కలిగి వున్న దేశాధినేతగా ఒబామా నాయకత్వ పాత్రను నిర్వహించనున్నాడు.

హిరోషిమా నగర సందర్శనలో ఒబామా జపాన్ ప్రధాని షింజో అబేతో కలిసి పర్యటించనున్నాడు. జపాన్ దేశ మంత్రిమండలి ఇటీవలే ఓ చట్టం చేసింది. ప్రజల యుద్ధవ్యతిరేక వాణిని అణచివేస్తూ, అణుబాంబు బాధితులను ఈ యుద్ధంలో ముందు నిలబెడుతూ యుద్ధంలో పాల్గొనేందుకు సమ్మతిస్తూ జపాన్‌కు ఈ చట్టం అనుమతినిచ్చింది. ఇంకా, ఇటీవలి అబే మంత్రి మండలి సమావేశంలో 'అణ్వాయుధాలను కలిగి వుండటం, ఉపయోగించటం రాజ్యాంగబద్ధమే' (2016 ఏప్రిల్ 1) అని నిర్ణయించింది. జపాన్ ఎట్టి పరిస్థితు ల్లోనూ యుద్ధంలో పాల్గొనబోదనే గత రాజ్యాంగ విధానం స్థానంలో ఈ నిర్ణయం చేశారు. అణ్వాయుధ రహిత ప్రపంచాన్ని వాస్తవికం చేసేందుకు ఒబామా పర్యటన గొప్ప శక్తిగా తోడ్పడుతుందని అబే నొక్కి చెప్తున్నాడు. అయితే, ఈ మాటలన్నీ మోసపూరిత మైనవనేది నిస్సందేహం.

ఒబామా తన 'న్యూక్లియర్ ఫుట్‌బాల్'తో ఎట్టి పరిస్థితుల్లోనూ హిరోషిమాలోని పీస్‌పార్క్‌లోనికి అడుగు పెట్టనివ్వం.

ప్రపంచంలో అత్యధిక అణ్వాయుధాలను కలిగివున్న దేశం అమెరికా. మధ్య ప్రాచ్యంలో విమాన దాడుల ద్వారా ఊచకోతకు, వినాశనానికి పాల్పడుతున్న దేశం అమెరికా. జపాన్ దేశపు ఒకినావా ద్వీపాన్ని తన సైనిక స్థావరంగా మలచుకొని ఒక నూతన యుద్ధానికి – కొరియా ద్వీపకల్పంపై యుద్ధం సాగించేందుకు సిద్ధంగా వున్న దేశం, అమెరికా. అమెరికా దేశ సర్వసైన్యాధ్యక్షుడైన ఒబామాను, ఈ యుద్ధ పిపాసిని, 'అణ్వాయుధ నిర్మూలనకు తోడ్పడే గొప్ప వ్యక్తి'గా లేక 'శాంతిదూతగా' ఏవిధంగా పిలువ గలుగుతాము? పైగా, ఒబామా తన అత్యవసర 'న్యూక్లియర్ ఫుట్‌బాల్'తో హిరోషిమాలో పర్యటించ తలపెట్టాడు. మేము అతని హిరోషిమా పర్యటనను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోము.

ఒబామా మరియు అమెరికా ప్రభుత్వం హిరోషిమాపై జరిగిన బాంబుదాడులకు క్షమాపణలు చెప్పేందుకు పలుమార్లు నిరాకరించారు. ఒబామా మరియు అతని ప్రభుత్వము హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబుల దాడి గురించి ప్రశ్నించే ప్రయత్నాలను సైతం అనుమతించబోవటంలేదని దీని అర్థం. హిరోషిమాకు ఒబామాకు ఆహ్వానించటం ద్వారా, అణ్వాయుధాలు ప్రయోగించిన తమ బాధ్యత నుండి ఒబామా ఏవిధంగా తప్పించుకోజూస్తున్నాడో అదేవిధంగా అబే తనకు తానుగా కూడా జపాన్ ఆధిపత్య యుద్ధానికి తమ బాధ్యతను నిరాకరించ ప్రయత్నిస్తున్నాడు. యుద్ధానికి బాధ్యతను నిరాకరించటం ద్వారా, ఒక నూతన సామ్రాజ్యవాద యుద్ధం అనగా అణుయుద్ధం దిశగా ఒక మార్గాన్ని తెరవటం అబే ఉద్దేశ్యమని స్పష్టమౌతోంది.

అమెరికా అణ్వాయుధ గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తూ, అణుయుద్ధాన్ని సాగించగల సామర్థ్యాన్ని కలిగివుండటం గురించే ప్రేగ్ ఉపన్యాసంలో వాస్తవానికి ఒబామా మాట్లాడాడు : "ఈ ఆయుధాలు ఉనికిలో ఉన్నంతకాలం, ఏ విధమైన ప్రమాదాన్నైనా ఎదుర్కొనేందుకు క్షేమకరమైన, భద్రతతోకూడిన, ప్రతిభావంతమైన ఆయుధ సామాగ్రిని అమెరికా కొనసాగిస్తుంది. అయితే, భ్రమలతో మేము ముందుకు సాగలేము. కొన్ని దేశాలు చట్టాలను ధిక్కరిస్తున్నాయి. అందువలనే, ఏదేని దేశం అలా ధిక్కరిస్తే తగిన పరిణామాలను ఎదుర్కొనేందుకు మాకొక నిర్మాణం యొక్క అవసరం వుంది." 2009 ఏప్రిల్ నాటి ప్రేగ్ సమావేశంలో ఒబామా ఉపన్యాస సారాంశమిది.

వాస్తవానికి ఒబామా పరిపాలనా యంత్రాంగం అణుశక్తులను పెంచుకుంటూ వస్తోంది. రానున్న 30 సం॥లలో ఒక ట్రిలియన్ డాలర్లు (100 ట్రిలియన్ 'యెన్'లకు పైగా) ఖర్చుచేసి, అణ్వాయుధాలను ఆధునీకరించటానికి పథక రచన చేశారు. దీనిలో భాగంగానే 2010 నవంబరు మరియు 2014 సం॥ల మధ్య కాలంలో 12 కష్టతరమైన అణ్వాయుధ పరీక్షలను, నూతన తరహా అణ్వాయుధ పరీక్షలను నిర్వహించారు. దీనికి తోడుగా, అణ్వాయుధాలను నిషేదించాలనే ఏ రకమైన తీర్మానాన్ని కూడా అమెరికా అనేక సందర్భాలలో సంపూర్ణంగా వ్యతిరేకించింది. ప్రపంచంలో 'అణ్వాయుధాల దాడికి గురైన ఒకే ఒక్క దేశంగా' జపాన్‌ను పేర్కొంటూ అణ్వాయుధాలను నిరోధించాలని ప్రబోధించే జపాన్ ప్రధానమంత్రే, అత్యంత ప్రమాదకరమైన అమెరికా విధానానికి

గట్టి మద్దతుదారుడిగా వున్నాడు. అణువిద్యుత్తు కేంద్రాలను తిరిగి ప్రారంభించి, రాకెట్ సాంకేతికతను అభివృద్ధి చేయటం ద్వారా జపాన్‌ను 'శక్తివంతమైన అణ్వాయుధ శక్తి'గా అవతరింపజేయటం అబే లక్ష్యంగా వుంది. అణ్వాయుధాలను కలిగి వుండటం, ప్రయోగించటం రాజ్యాంగబద్ధమైనదనే తమ అణ్వాయుధాల ఉద్దేశ్యాన్ని ఇటీవలి అబే మంత్రిమండలి పాలనా యంత్రాంగం స్పష్టంగానే వ్యక్తం చేసింది.

"అమెరికా అణ్వాయుధాలపై గుత్తాధిపత్యం సాధించాలి" "అమెరికా విధిస్తున్న నిబంధనలను పాటించని ఏ దేశమైనా అనేక విపరిణామాల్ని ఎదుర్కోవలసి వుంటుంది". అణ్వాయుధ దాడులకు గురై ప్రాణాలతో బయటపడిన 'హిబాకుషా'గా పిలవబడే అత్యధిక సంఖ్యాక ప్రజానీకంగానీ, కార్మికుల, ప్రజల యుద్ధవ్యతిరేక ఆకాంక్షగానీ, అణ్వాయుధాలపై గుత్తాధిపత్యాన్నీ, అణుయుద్ధాన్ని సమర్థించుకునే అమెరికా తర్కానికి సంపూర్ణంగా విరుద్ధమైనవి.

"అణ్వాయుధాలు లేని ఓ ప్రపంచం" గురించి మాట్లాడే మోసపూరిత ప్రచారాన్ని ఓవైపు సాగిస్తూనే, ఒబామా ఈ కాలమంతటా నూతన అణు యుద్ధానికి సన్నాహాలు చేస్తున్నాడు.

ఉత్తరకొరియా అణు పరీక్షలను వ్యతిరేకించ టానికంటూ ఈ సంవత్సరం జనవరి నెలలో వ్యూహాత్మక అణుబాంబు బి–52ను ఒబామా ప్రయోగించాడు. దీని లక్ష్యం – అణుయుద్ధాన్ని సాగించటానికి అమెరికా సిద్ధంగా వుందని ప్రదర్శించటమే. ఆ తర్వాత మార్చి, ఏప్రిల్ నెలల్లో అణుయుద్ధం వస్తే ఎలా ఎదుర్కోవాలనే దానిపై అమెరికా – ఆర్ఓకెల నడుమ సంయుక్తంగా అతిపెద్ద ఆయుధ విన్యాసాల కసరత్తులు సాగించారు. ఫిబ్రవరి 24న 'యునైటెడ్ స్టేట్స్ ఫోర్సెస్ కొరియా' (యుఎస్ఎఫ్‌కె) కమాండర్‌ను అమెరికా ప్రతినిధుల సభ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీ విచారించి రూఢి పరచుకున్నారు : "కొరియా ద్వీపకల్పంలో యుద్ధం సంభవించినట్లయితే, పరిస్థితి డబ్ల్యుడబ్ల్యుఐఐకి సమానంగా తయారవుతుంది. దీనిలో పాల్గొనే సైనిక బలగాలు మరియు ఆయుధ సామాగ్రిల మోతాదు డబ్ల్యుడబ్ల్యుఐఐ లేదా కొరియా యుద్ధంతో సరిపోలేవిగా వున్నాయి. దీనిలో ఇమిడి వున్న సంక్లిష్ట స్వభావం రీత్యా అధిక సంఖ్యలో ప్రాణనష్టం, మరియు గాయపడే వారి సంఖ్య వుంటుంది".

అమెరికా సైన్యం కొరియా యుద్ధం (అణుయుద్ధం) పథక అమలుకు ప్రస్తుతం తయారీగా వుండి సాకల్యంగా లెక్కలు వేస్తోంది. సర్వసైన్యాధక్షుడైన ఒబామా ఆదేశాలతో వారు జరపటానికి సన్నద్ధమైయున్న ఈ యుద్ధం – హిరోషిమా, నాగసాకీల విధ్వంసాన్ని మించిపోనుంది.

క్లుప్తంగా చెప్పుకోవాలంటే, ఉత్తర కొరియాపై అమెరికా అణుదాడులకు ఆమోదం పొందే లక్ష్యంతో ఒబామా హిరోషిమాలో పర్యటిస్తున్నాడు. ప్రపంచ శ్రామిక ప్రజానీకాన్ని, అణుబాంబు దాడులలో బ్రతికి బయటపడ్డ హిరోషిమా ప్రజలను, అణు నిరాయుధీకరణకు తాను కృషిచేస్తున్నట్లుగా మోసగించటానికి ఈ పర్యటన ఉద్దేశించబడింది. హిరోషిమా ప్రజలకు, ఒబామాకు మధ్య పునరాలోచన చేయవలసిందిగానీ, రాజీగానీ లేనేలేదు. ఎందుకంటే మేము 1945 ఆగస్టు 6న అణుబాంబుల దాడికి గురైన నాటినుండి అణ్వాయుధాలకు, యుద్ధాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే వస్తున్నాము.

అంతర్జాతీయంగా కార్మికవర్గ ప్రజానీకపు ఐక్యత మరియు సంఘీభావానికి మాత్రమే అణ్వాయుధాలను నిర్మూలించే శక్తి వుంది.

ఒబామా హిరోషిమా వచ్చి, పీస్ మ్యూజియమ్ సందర్శించిన సందర్భంలో అతను అణ్వాయుధాల నిర్మూలనకు కృషిచేస్తున్నట్లుగా మరింత గంభీరంగా వుండవచ్చు. కానీ ఇదంతా భూమికలేని భ్రమాజనితమే. ఏప్రిల్‌లో జరిగిన జి–7 దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం తర్వాత పీస్ మ్యూజియమ్‌ను 'చిత్తశుద్ధి'తో సందర్శించిన అమెరికా విదేశాంగ మంత్రి జాన్ కెర్రి చేసిన సమీక్ష సారాంశమేమిటి? "యుద్ధం మొదటి పద్ధతి కానే కాకూడదు. చివరి పద్దతిగా మాత్రమే వుండాలి" – ఇదీ పీస్ మ్యూజియం సందర్శించిన వెనువెంటనే జాన్‌కెర్రి తక్షణ అభిప్రాయం. ఇప్పటికీ కెర్రీ మరియు ఒబామా – ఇరువురూ యుద్ధం అవసరాన్ని గురించి అది చివరి విధానంగా వుండాలని చెప్తూ ఒకేలా బోధిస్తూ వున్నారు. (అణుయుద్ధాన్ని గురించి) 'ఆటమిక్ బాంబ్ క్యాజువాలిటీ కమీషన్' (ఎబిసిసి) పరిశోధనలో వెల్లడైన నిర్ధారణల ద్వారా అణుబాంబు కలిగించే విధ్వంస వాస్తవికత గురించి, ఎంతోకాలంగా మరుగుపరచిన అంతర్గత విషయాల గురించి అమెరికా పాలకులకు తగినంత పరిజ్ఞానం వుంది. ఆ కారణంగా అణ్వాయుధాన్ని చివరి అస్త్రంగా పరిత్యజించాల్సిన అవసరం వారికి వుంది.

పెట్టుబడిదారులకు, ప్రపంచంలో ఒక్కశాతంగా వుండి ఆధిపత్యం చెలాయించే వీరికి, 99 శాతంగా వున్న ప్రజలను, కార్మికవర్గాన్ని విభజించి పాలించేందుకు యుద్ధము మరియు అణ్వాస్త్రాలు తప్పనిసరి అయినవిగా పరిణమించాయి. ప్రపంచ కార్మిక ప్రజానీకం మధ్యన వారు శత్రుత్వాన్ని పెంచి పోషిస్తారు. సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం ఒకర్నొకరు చంపుకునేట్లు చేస్తారు. శాశ్వత తొలగింపు, క్రమబద్ధీకరణ చేయకపోవటం, అత్యంత తక్కువ వేతనాలు, అధిక పనిభారం వంటి చర్యలతో 'కార్మికులను హత్యగావించే' రాజకీయాలను మనం చూస్తున్నాం.

యుద్ధానికి వ్యతిరేకంగా, అణ్వాయుధాలకు, అణుశక్తికి వ్యతిరేకంగా, సైనిక యుద్ధ స్థావరాలకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలను అణచివేసే రాజకీయ విధానాలను మనం చూస్తున్నాం. ఈ రాజకీయాల కొనసాగింపే ఈ దురాక్రమణ యుద్ధం (అణుయుద్ధం) మరియు దీనిని అమలు జరుపుతున్న వారే అబే, ఒబామా లిరువురూ!

శాంతికోసం ప్రయత్నాలు జరపమని ఒబామా, అబేలను అడిగే ఆలోచనను మేము తిరస్కరిస్తున్నాం; లేదా చైనా, ఉత్తరకొరియా పాలకులలాగా ప్రతిచర్యలు చేపట్టటాన్నీ మేము తిరస్కరిస్తున్నాం. ప్రపంచంలో 99 శాతానికి చెందిన కార్మికవర్గ ప్రజానీకం ఐక్యంగా, అంతర్జాతీయ సంఘీభావాన్ని కూడగట్టటం ద్వారా ఒక్కశాతంగా వున్న ఆధిపత్య శక్తులను తిరుగులేకుండా తిప్పికొట్టగలుగుతాం. అణ్వాయుధాలను, యుద్ధాన్ని అంతం చేయగల ఏకైక మార్గమిదే.

'కొరియా – అమెరికా – జపాన్ సైనిక కూటమి' రూపొందిస్తున్న నూతన కొరియా యుద్ధానికి వ్యతిరేకంగా పదే పదే నిర్ణయాత్మకమైన దేశవ్యాపిత సమ్మెలు చేస్తూ పోరాటం సాగిస్తూ వస్తున్న 'కొరియన్ కాన్‌ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (కెసిటియు)తో సంఘీభావాన్ని ఏర్పరచుకోవటం ప్రధమ కర్తవ్యంగా చేపట్టాలి.

మే 26, 27 తేదీలలో హిరోషిమాలో ఒబామా పర్యటనను నిరసిస్తూ ప్రదర్శనలలో భుజం భుజం కలిపి పాల్గొనవలసిందిగా దేశ పౌరులందరికీ పిలుపు నిస్తున్నాము. ఇప్పటికీ అణుబాంబు బాధితులుగానున్న వారందరిపక్షాన నిలిచి అణ్వస్త్ర వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక సూత్రబద్ధ వైఖరితో వారు సాగిస్తున్న కార్యక్రమాలకు పోరాటరంగంలోనున్న కార్మిక యూనియన్లను, విద్యార్థి మండళ్ళను సంఘీభావంగా నిలుపుదాం.

oooo